క్లుప్తంగా

వ్యక్తిపై కేసు

ఎల్కతుర్తి: కోడలిపై అత్యాచారయత్నానికి పాల్పడిన మామపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన భీమదేవరపల్లి మండలం వంగరలో చోటుచేసుకుంది. ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు కథనం ప్రకారం వంగరలోని కాశీ కాలనీకి చెందిన సయ్యద్ యాకూబ్ కుమారుడు గోరిమియా దుబాయిలో ఉంటున్నాడు. ఇంటి వద్ద అత్త లాలీబీ, కోడలు తన ఇద్దరు పిల్లలతో ఉంటుంది. అత్త ఈ నెల 3న ఊరికి వెళ్లడంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న కోడలిపై మామ అత్యాచారయత్నానికి యత్నించగా ఆమె కేకలు వేయడంతో ఇంట్లో నుంచి పారిపోయాడు. కోడలు ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దరాప్తు చేపట్టి యాకూబ్‌ను అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ యాచకుడు మృతి



పరకాల: ఈ నెల 30న పట్టణం నుంచి హుజురాబాద్‌కు వెళ్లే దారిలో కొత్తగా నిర్మాణం చేస్తున్న పెట్రోల్ బంక్ వద్ద ద్విచక్ర వాహనం ఢీ కొని తీవ్రంగా గాయపడిన గుర్తుతెలియని యాచకుడు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ద్విచక్ర వాహనంతో వృద్ధుడిని ఢీకొన్న వ్యక్తి నడికూడకు చెందిన దుప్పటి ప్రవీణ్‌గా గుర్తించారు. మల్లకోపేట గ్రామ కార్యదర్శి మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు 60 సంవత్సరాల లోపు ఉంటుందని, ఎత్తు 5.5, చామన చాయ రంగు ఉంటాడని, ఫొటో చూసి మృతుని చెందిన వ్యక్తి గురించి తెలిస్తే ఎస్సై శివకృష్ణ (9502655598), సీఐ కిషన్ (8712685224) నంబర్లను సంప్రదించాలని పోలీసులు కోరారు.

సీపీఐ పోరుయాత్రకు వెళ్లిన నాయకులు



శాయంపేట : హన్మకొండ జిల్లా హయగ్రీవాచారి గ్రౌండ్‌లో సీపీఐ పోరు యాత్ర ముగింపు సభకు మండలం నుంచి సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు వందలాది మంది బయలుదేరి వెళ్లారు. పోరుయాత్రకు బయలుదేరి వెళ్లే 8 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్, అరికెళ్ల దేవయ్య, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి



దామెర: నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ భిక్షపతి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మైసయ్య సూచించారు. మండలంలోని ఊరుగొండలో ఏర్పాటు చేసిన నర్సరీని బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని మొక్కలు ఎండి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు హరిత హారం మొక్కలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వారి వెంట ఏపీఓ శారద, సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, ఉపసర్పంచ్ జన్ను విద్యాసాగర్, కార్యదర్శి వేణుగోపాల్ వనసేవకులు, ఉన్నారు.

వివక్షకు గురవుతున్న మహిళలు



నడికూడ : మండలంలోని రాయపర్తిలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో డాక్టర్ స్వాతి అధ్యక్షతన లింగ ఆధారిత హింస నిరోధంపై ఆశ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ సమాజం కోసం ఆడ, మగ ఇద్దరు అవసరమే అయినా మహిళలు వివక్షకు గురవుతున్నారన్నారు. గ్రామ స్థాయిలో సమస్యలను ఆశ కార్యకర్తలు గుర్తించి బాధిత మహిళలకు అవసరమైన సహాయాన్ని అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, సర్వోదయ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



పరకాల : జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

పరకాల : బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో జరిగిన వేడుకలకు దళిత బంధు కమిటీ కో ఆర్డినేటర్ సోదా రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్స్ మడికొండ సంపత్, ఒంటేరు సారయ్య దామెర మొగిళి, ఏకు రాజు హాజరై నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు బొచ్చు అనంత్, బీఆర్ఎస్ నాయకులు శనిగరపు నవీన్, చందుపట్ల రమణారెడ్డి, సురేష్, జెమిని, ఎస్ఎఫ్ఐ నాయకుడు కళ్యాణ్, సదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొజ్జ హేమంత్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళులు అర్పించారు.

దామెర : జగ్జీవన్‌రామ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జెడ్పీటీసీ గరిగె కల్పన క్రిష్ణమూర్తి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, ఎంపీఓ యాదగిరి, ఎంపీటీసీ పోలం కృపాకర్ రెడ్డి, దళిత బంధు కోఆర్డినేటర్ గరిగె క్రిష్ణమూర్తి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. పులుకుర్తిలో ఎమ్మార్పీఎస్, మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ గోవిందు అశోక్, ఎంపీటీసీ సంధ్య అశోక్, ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల మురళి, సత్యం, క్రిష్ణమూర్తి, సంతోషస్వామి, కిరణ్ చందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దండు రాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : మండల కేంద్రంలో మాదిగ సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం బాబు జగ్జీవన్‌రావు జయంతి నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు బొడ్డు ప్రభుదాస్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బొడ్డు వసంతకుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్, బీఆర్ఎస్ నాయకుడు వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ లెనిన్, దయాకర్, రవీందర్, నవీన్, వాసుదేవ్, కరియప్ప, కరుణాకర్, ప్రేమ్‌రాజ్, దార పేతురు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి: భీమదేవరపల్లిలో జగ్జీవన్‌రావు జయంతి వేడుకలను బుధవారం ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. జెడ్పీటీసీ వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనితరమేష్ కేక్ కట్ చేసి స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్సై మహేందర్, సర్పంచ్ సాతూరి స్వాతి నాగరాజు, ఎంపీటీసీ రమాదేవి, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, కరుణాకర్, డేగల సారయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా సంఘాల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ గుజ్జుల రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ తూర్పాటి సునీత పలువురు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, అల్లకొండ రాజు, రాజమౌళి, వెంకన్న, జడ్సన్, భద్రయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు: మండలకేంద్రంలో తెలంగాణ విద్యావంతులు, బహుజనులు, అంబేడ్కర్ వాదుల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు.కార్యక్రమంలో పెరుమాండ్ల శ్రీనివాస్, తనుగుల శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జయంతి వేడుకలను పురస్కరించుకొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చిందం రవి, మారపల్లి రవీందర్, రాజు, కట్టయ్య, పాల్గొన్నారు.

నడికూడ: ధర్మారంలో మాజీ ఓడీసీఎంఎస్ యునైటెడ్ వరంగల్ డిస్ట్రిక్ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం, నర్సక్కపల్లిలో బీఆర్ఎస్ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



నడికూడలో..



ఆత్మకూరులో...



శాయంపేటలో..



ధర్మసాగర్ : మాట్లాడుతున్న బొడ్డు ప్రభుదాస్



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి క్రాస్ వద్ద..



దామెరలో...

పార్టీలో చేరిన వారిని కాపాడుకుంటా

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు: అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని, వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నుంచి కార్యకర్తలు, యువకులు బుధవారం ఎమ్మెల్యే నివాసగృహంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ విధానాలను అనుసరిస్తూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో గ్రామాల్లో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వంగాల భగవాన్‌రెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పాపని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అండగా ఎమ్మెల్సీ కడియం



చిన్నారులకు ఆర్థికసాయం చేసిన కడియం శ్రీహరి

ధర్మసాగర్ : మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఏనుట్ల వెంకటమల్లు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అతని భార్య నాగమణి కూడా రెండేళ్ల క్రితం మృతి చెందింది. దీంతో వారిద్దరి పిల్లల బాగోగులు వారి నానమ్మ చూసుకుంటుంది. వారి పరిస్థితిని స్థానిక సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లాడు. ఆ చిన్నారులకు తక్షణ సహాయం కింద కొంత ఆర్థికసాయం అందించి ఆ పిల్లలను కడియం ఫౌండేషన్ ద్వారా చదివిస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పించిన కడియం గోసంగి కుల సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పాలనలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట : పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని పోటీ పరీక్షలను, పదో తరగతి పరీక్షలను కూడా సమర్థవంతంగా నిర్వహించలేని ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాలని టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని గట్లకనిపర్తి, నర్సింహులపల్లి, సూరంపేట, మాందారిపేట, కొత్తగట్టు సింగారం గ్రామాలలో హాథ్ సే హాథ్ జోడో యాత్రను కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మహత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప ఎలాంటి ప్రయోజనాలు లేవని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే పేదలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. సొంత ఇళ్లు నిర్మించుకునే వారికి రూ. 5 లక్షలిస్తామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు బుజ్జన్న, రవి, కట్టయ్య, చంద్రమౌళి, కుమారస్వామి, సాంబయ్య, కుమారస్వామి, జనార్దన్, సాంబమూర్తి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, పాల్గొన్నారు.

పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలి



మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు శంకర్‌రెడ్డి

ఐనవోలు : గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెరుమాండ్లగూడెం, పంథిని గ్రామాల్లో మండల పార్టీ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతుడూ పార్టీ అభ్యున్నతికి కాకుండా వ్యక్తిగత స్వార్థాల కోసం నాయకులు పనిచేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జెడ్పీ కో ఆప్షన్ ఉస్మాన్ అలీ, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, సొసైటీ వైస్ చైర్మన్లు చందర్‌రావు, మా దాసు బాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, సర్పంచ్‌లు ప్రేమలత పూర్ణచందర్‌రావు, పిడుగు రజిత, ఉప సర్పంచ్‌లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆందోళన

పరకాల/ధర్మసాగర్/ఎల్కతుర్తి/దామెర/శాయంపేట: బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ను అరెస్ట్ చేయడంతో ఆ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల కేంద్రాల్లో పార్టీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. సంజయ్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని వెంటనే ఆయనను విడుదల చేయాలని నినాదాలు చేశారు. అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎల్కతుర్తి పార్టీ మండల అధ్యక్షుడు చిరంజీవి ఆధ్వర్యంలో నిరసన తెలిపేందుకు పిలుపునివ్వగా పోలీసులు బుధవారం బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిరసన కార్యక్రమాల్లో పార్టీ ముఖ్యనాయకులు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పరకాల : నిరసన ర్యాలీలో పాల్గొన్న నాయకులు



ధర్మసాగర్ : ఆందోళన చేస్తున్న బీజేపీ శ్రేణులు



ఎల్కతుర్తి : పోలీసుల అదుపులో బీజేపీ నేతలు



దామెర : మాట్లాడుతున్న విజయచందర్ రెడ్డి



శాయంపేట : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

నియామకం

వరంగల్: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) పరిధిలోని ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ కమిటీ కోఆప్టెడ్ సభ్యుడిగా వరంగల్‌కు చెందిన ప్రముఖ సీఏ పీవీ.నారాయణరావును నియమిస్తూ ఎస్ఆర్ఐసీ చైర్మన్ సీఏ పన్నారాజ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నారాయణరావు మాట్లాడుతూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రయత్నిస్తానన్నారు.

దుండగులకు కఠినంగా శిక్షించాలి



ఎల్కతుర్తి: శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఆరె సంక్షేమ సంఘం నాయకులు

ఎల్కతుర్తి: ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లి శివాజీపై దాడి చేసిన దుండగులకు కఠినంగా శిక్షించాలని ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు హింగె శివాజీ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని సూరారంలో ఆరె సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు శివాజీ త్వరగా కోలుకోవాలని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి బాధ్యులైన లింగంపల్లి కిషన్ రావును బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ ఆరే సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షుడు హింగె రవి, కార్యదర్శి హింగె భాస్కర్, హింగె రాజు, హింగె రవీందర్, రమేష్, సాంబయ్య, సంతు, సంపత్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

శివాజీ కోలుకోవాలని ప్రత్యేక పూజలు

దామెర: ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ త్వరగా కోలుకోవాలని మండలంలోని ఊరుగొండ శ్రీ అభయంజనేయ స్వామి ఆలయంలో సంఘం సభ్యులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భగా గ్రామ అధ్యక్షుడు కొడగాని మహేందర్ మాట్లాడుతూ దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన శివాజీ భగవంతుని దయతో త్వరగా కోలుకోవాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు తిప్పారపు సాంబయ్య, కొడగాని రాజేందర్, చెలికె దామోదర్, చెట్టుపల్లి క్రిష్ణ, మోటె రవి, యాదిగిరి, రాజు, మధూకర్, మురళితో పాటు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయడం ఏమనగా!

నా క్లయింటు అగు లక్ష్మం ఉమ, భర్త ప్రసాద్, R/o. H.No. 11-7-140, గాంధీనగర్ (మిల్స్ కాలనీ), వరంగల్ గారు శ్రీ చింతపండు సంజీవ, తండ్రి సత్తయ్య, R/o. H.No. 8-138, ఎల్.బి.నగర్, భూపాలపల్లి గారి వద్ద నుండి H.No. 11-8-16 గాంధీనగర్, వరంగల్ ఓపెన్ ప్లాటు Extent 81.00 గజముల గల దానిని ది. 6-4-2017 రోజున అగ్రిమెంట్ ఆఫ్ సేల్ ద్వారా కొనుగోలు చేసియున్నారు. మరియు ది. 25-4-2017 రోజున మిగతా రూపాయలు పేమెంట్ చేసి రసీదు తీసుకొన్నారు. [illegible] మరియు Posession కల్గియున్నారు. [illegible] అట్టి దావా నెం. 3180/2022 గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వరంగల్ గారి కోర్టులో కేసువేసినారు అట్టి కేసు పెండింగ్ ఉన్నది. ది. 12-04-2023న వాయిదా ఉన్నది. [illegible]

షెడ్యూల్లు ఆస్తికి హద్దులు

ఇంటి నెం. 11-8-16, గాంధీనగర్ (మిల్స్ కాలనీ), వరంగల్ గల దానికి హద్దులు మధ్యస్థమై యున్నది.

తూర్పు: సంగాని జగన్ గారి ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: నెల్లుట్ల వీరస్వామి, దక్షిణం: కోట సర్వయ్య.

ఇట్లు
పొదాల సుదర్శన్
పొదాల సవితార్య దేవి
అడ్వకేట్స్, వరంగల్.
సెల్: 9948298591

ఎంపీ బండి సంజయ్‌పై ఫిర్యాదు

ఐనవోలు: రాజకీయ ప్రయోజనాల కోసం పిల్లల భవిష్యత్‌తో ఆటలాడుతున్న ఎంపీ బండి సంజయ్‌తో పాటు ఆయన అనుచరులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒంటిమామిడిపల్లికి చెందిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఐనవోలు పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం పదో తరగతి హిందీ పరీక్ష రాయగా పిల్లలు పరీక్ష కేంద్రాలకు వెళ్లిన తర్వాత కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, అతని అనుచరులతో కలిసి వాట్సాప్ ద్వారా ప్రశ్నాపత్రాన్ని అందిరికీ పంపి పిల్లల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాడని ఆరోపించారు. ఇక ముందు ఇలాంటి ప్రజావ్యతిరేక చర్యలు తీసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో పెండ్లి జయపాల్, రాజారపు ఎల్లయ్య, చిటుకూరి రమేష్, ముస్కు హైమ, అమరవాది కుమారస్వామి, ముస్కు కుమారస్వామి తదితరులు ఉన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న భిక్షపతి

పరకాల: కేసీఆర్ పరిపాలనపై ప్రజల్లో విశ్వాసం లేకుండా పోయిందని వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా విజయం సాధించడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే మోలుగూరి భిక్షపతి అన్నారు. మున్సిపాలిటీ విలీన గ్రామం రాజిపేటకు చెందిన 30 మంది యువకులు బుధవారం మోలుగూరి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, దుబాసి వెంకటస్వామి, లక్క సతీష్, సాదు రమేష్, చింతల భాస్కర్, గువ్వ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల ధర్నా, రాస్తారోకో



ధర్నా, రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కమలాపూర్: పదో తరగతి ప్రశ్నపత్రాలు లీకైన ఘటనను, విపక్ష నేతలను అక్రమంగా అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు బుధవారం వేర్వేరుగా ఆందోళన చేపట్టి ధర్నా, రాస్తారోకోలు నిర్వహించారు.ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండపు చరణ్‌పటేల్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ మొదలుకొని పదో తరగతి పరీక్షల వరకు ప్రశ్నపత్రాలు లీక్ చేసి విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్న తెలంగాణలోని లీకేజీల బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ తౌటం రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు దేశిని అయిలయ్యగౌడ్, నాయకులు కంభంపాటి ప్రసాద్, కొండ రమేష్, మనీష్, రాజు, అనిల్, కుమారస్వామి, శ్రీనివాస్, వీరేశం, ఓదెలు, కుమార్, అంజద్, పాల్గొన్నారు.

బండి సంజయ్ అరెస్ట్ పిరికిపంద చర్య..

పదో తరగతి హిందీ ప్రశ్నాపత్రం లీకైన ఘటనలో ఎలాంటి సంబంధం లేని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన పిరికిపంద చర్య అని బీజేపీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి అన్నారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్‌లో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్‌బాబు, అశోక్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, మాజీ సర్పంచ్ సామ్రాజ్యంగౌడ్, నాయకులు పాల్గొన్నారు. ధర్నా, రాస్తారోకో చేపట్టిన కాంగ్రెస్ నాయకులు 11 మంది, బీజేపీ నాయకులు 9 మందిని అరెస్ట్ చేసి సొంతపూచీకత్తుపై విడుదల చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.